క్లుప్తంగా

నేడు కృష్ణ మందిర్‌లో వేడుకలు

భూపాలపల్లి అర్బన్: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలోని కృష్ణాకాలనీలో ఉన్న శ్రీ రాధాకృష్ణ గీతా మందిర్‌లో నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు గోపూజ, పంచామంత్రాల అభిషేకం, చిన్నారులకు ఉట్టి కొట్టే కార్యక్రమం ఉందని తెలిపారు. ఉట్టి కొట్టిన వారికి ప్రోత్సాహక బహుతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులైన యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మొగుళ్లపల్లి: మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన పీజీటీ కెమిస్ట్రీ, ఇంగ్లిష్ సబ్జెక్టులు బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాకేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీ, బీఈడీ ఉండాలని ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో ఈ నెల 20న పాఠశాలలో నిర్వహించే డెమో క్లాస్, ఇంటర్వ్యూకు సకాలంలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

స్పాట్ అడ్మిషన్

కాటారం: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ బాలుర, బాలికల పాఠశాలల్లో పలు తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలుర పాఠశాలలో 5వ తరగతిలో బాలికల పాఠశాలలో 6, 8, 9 తరగతుల్లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అర్హులని ఈ నెల 18న ఇంచర్ల ఎర్రగట్టమ్మ వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్‌కు ఆసక్తి గల విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. ఆధార్‌కార్డు, కులం, ఆదాయం, స్టడి సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



ఫోన్ అప్పగిస్తున్న పోలీసులు

మొగుళ్లపల్లి: మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన నేర్పటి నరేష్ ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్పందించిన పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి సెల్‌ఫోన్‌ను రికవరీ చేశారు. ఈమేరకు బాధితుడికి సెకండ్ ఎస్సై మానస శనివారం అప్పగించారు. సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతిని ఎస్సై అభినందిచారు.

ఉపాధి అవకాశం కల్పించాలి

భూపాలపల్లి రూరల్: కళాకారులను అక్షర వికాస ఉద్యమంలో భాగస్వాములు చేసి ఉపాధి అవకాశం కల్పించాలని తెలంగాణ జానపద సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీదర్ పాండే కోరారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మురళిధర్ పాండే మాట్లాడుతూ.. ప్రభుత్వం అక్షరాస్యతను పెంచే దిశగా చేపట్టే అక్షర వికాస ఉద్యమంలో నిరుపేద కళాకారులను గుర్తించి ఉపాధి అవకాశం కల్పించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జేఏసీ నాయకులు ఉన్నారు.

కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

కాటారం: మండల ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నిడిగొండ చెన్నకేశవ్, కోశాధికారిగా ఇప్పలపల్లి దేవేందర్, ఉపాధ్యక్షులుగా సంబరాతి అనిల్, నార రమేశ్, సంయుక్త కార్యదర్శులుగా జాగరి రాజబాపు, పయ్యావుల నరేశ్, సహాయ కార్యదర్శులుగా పెండ్లి రత్నాకర్, ఇనుకొండ సంపత్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా దానం రంజిత్, ముఖ్య సలహాదారులుగా గడ్డం శంకర్ లింగం, తోడె అనిల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, శరత్, రాకేశ్‌రెడ్డి, గౌస్, రమేశ్, ఓదెలు, మహేశ్, రమేశ్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎలక్షన్ అధికారులుగా తోడె అనిల్, దాసరి రాజన్న, గడ్డం శంకర్‌లింగం వ్యవహరించారు. యూనియన్ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు. నూతన కమిటీని పలువురు అభినందించారు.

శిథిలావస్థలో నాపాక ఆలయం

వర్షాలకు ఉరుస్తున్న గుడి

● పట్టించుకోని పాలకులు, అధికారులు



శిథిలావస్థకు చేరిన నాపాక ఆలయం

చిట్యాల: మండలంలోని నైన్‌పాకలో ఎంతో మంది చరిత్రకారులు, శిల్పిలు సంవత్సరాలు కష్టపడి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి సర్వతోభద్ర నాపాక ఆలయాన్ని పూర్వం నిర్మించారు. కాగా గతంలో వెలవెలబోయిన ఆలయాన్ని అప్పటి స్పీకర్ మధుసూదనాచారి వెలుగులోకి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో ఆలయ మరమ్మతుకు సుమారు రూ.మూడు కోట్లకు పైగా నిధులను మంజూరు చేశాడు. అనంతరం కొంత మేర పనులు ప్రారంభించి గుడి చుట్టూ ప్రహరీ నిర్మించారు. అప్పటి నుంచి ఆలయం వెలుగులోకి వచ్చి పూజలు నిర్వహించి గ్రామస్తుల సహకారంతో ప్రతీ సంవత్సరం ముక్కొటి ఏకాదశి సందర్భంగా జాతర నిర్వహిస్తున్నారు. కాలక్రమేణా పాలకులు మారుతున్న క్రమంలో ఆలయాన్ని సందర్శించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాటాలతోనే చెప్పడం సరిపోయింది. కానీ ఇప్పటి వరకు కనీసం పట్టించుకున్న పాపాన లేకపోవడంతో ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ప్రతీ రోజు దీప దూప నైవేద్యంతో ఆలయంలో పూజలు నిర్వహిస్తుండడంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు.

వర్షాలతో కూలిపోయే ప్రమాదం..

పది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆలయం ఉరుస్తుంది. దీంతో ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇలానే ఆలయాన్ని వదిలేస్తే కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు తెలుపుతున్నారు. కొంత కాలంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు ఎంతో మంది పాలకులకు కోరుతున్న కనీసం పాలకులు, సంబంధిత అధికారులు పట్టించుకున్నా పరిస్థితి లేదు. ఎంతో మంది కేంద్ర, రాష్ట అధికారులు ఆలయానికి వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు.

తొమ్మిదేళ్లుగా నిరీక్షణ

నాపాక ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తొమ్మిది సంవత్సరాలు అయిన ఇంత వరకు అధికారులు పనులు ప్రారంభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దేవాలయంపై చెట్లు పెరిగిపోతున్నాయి. అలాగే వర్షానికి తడిసి ఎప్పుడు కిందపడుతాయోనని భయంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం మూలంగానే దేవాలయానికి పనులు ప్రారంభం కావడంలేదని ఆరోపిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోనే మొదటి ఏకశిలా ఆలయంగా పేరుగాంచిన నాపాక ఆలయానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

పనులు చేపట్టాలి



కొంత కాలం నుంచి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎంతో మంది అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఇప్పటి వరకు కనీసం పనులు చేపట్టలేదు. సంబంధిత అధికారులు సందర్శించి ఆలయ మరమ్మతు పనులు చేపట్టాలి.

- కట్టెకోళ్ల రాజు, నైన్‌పాక

నిలిచిన ఆర్చ్‌గేట్ నిర్మాణ పనులు



మహదేవపూర్‌లో ఆర్చ్‌గేట్ కోసం వేసిన పిల్లర్లు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో కాళేశ్వరం దేవస్థానానికి సంబంధించిన ఆర్చ్‌గేట్ నిర్మాణ పనులు ఎన్‌హెచ్ 353(సీ) ప్రధాన రహదారిపైన ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించి వదిలేశారనే ఆరోపణలు వస్తున్నాయి. దేవాదాయశాఖ రూ.37 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. కాగా, అంతకు ముందు ఉన్న ఆర్చ్‌గేట్‌ను 2018 లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో భారీ యంత్రాలు, పరికరాలు, మోటార్లు ఆర్చ్‌గేట్ కింద నుంచి వెళ్లడానికి వీలుగా లేకపోవడంతో సంబంధిత నిర్మాణ సంస్థ మేఘా ఇన్‌ఫ్రా తొలగించింది. అందుకుగాను నష్టపరిహారంగా రూ.25లక్షలు దేవస్థానానికి చెల్లించింది. అప్పటి నుంచి ఆర్చ్‌గేట్ నిర్మాణాలపై దేవాదాయశాఖ దృష్టిసారించలేదు. మే నెలలో నిర్వహించిన సరస్వతినది పుష్కరాల సందర్భంగా పనులు త్వరగా పూర్తిచేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు ఆగమేఘాలపై ఆర్చ్ నిర్మాణాలను ప్రారంభించారు. దేవాదాయశాఖ ఇంజనీర్ల లేమితో నేటికి డిజైన్లు లేక పనులు నిలిచాయి. అప్పుడు 100 ఫీట్ల రోడ్డుకు డిజైన్లు తయారు చేసి ప్లాన్ ఇవ్వగా.. ప్రస్తుతం 120 ఫీట్ల వరకు డిజైన్లు తయారు చేయాల్సి ఉంది. దీంతో పిల్లర్ల దశలోనే పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ విషయమై కాళేశ్వరం దేవస్థానం ఈఓ మహేశ్‌ను సంప్రదించగా రీ డిజైన్ కోసం మళ్లీ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం 100ఫీట్లు రోడ్డుకు డిజైన్ ప్లాన్ ఉండే, 120 పీట్ల రోడ్డుకు ప్లాన్ మారిందని, ఆర్చ్ ఎస్టిమేషన్ కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

వెంకటాపురం(ఎం) : వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీఓ రాజు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు సైడు కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలన్నారు. మురికి గుంతలు లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గణపురం: ధ్వంసమైన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్: కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర


భూపాలపల్లి రూరల్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. శనివారం పట్టణ పరిధిలోని 19వ వార్డు రెడ్డి కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరగా ఎమ్మెల్యే సందర్శించి మాట్లాడారు. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతోనే నీరు ఇళ్లలోకి చేరిందని వెంటనే డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే రానున్న మూడు, నాలుగు రోజులు జిల్లాలో భారీవర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ సూచనల మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

గణపురం: భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు బయటకు రావొద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు సూచించారు. మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువును ఆయన పరిశీలించి మాట్లాడారు. మోరంచ పరివాక ప్రాంతంలో ఉండే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద బ్రిడ్జి కూలిపోవడంతో హైదరాబాద్-ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్లే భారీ వాహనాలు గణపురం మీదుగా తరలించడంతో ధ్వంసమైన రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు ధ్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రెండు జిల్లాల కలెక్టర్లు వెంటనే మల్లంపల్లి వద్ద కూలిపోయిన బ్రిడ్జి మరమ్మతు పనులు పూర్తి చేయించి భారీ వాహనాలు గణపురం వైపు రాకుండా చూడాలని తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వాహనాల మళ్లింపుతో ట్రాఫిక్ జామ్



జంషేడ్‌బేగ్‌పేట బ్రిడ్జి వద్ద నిలిచిన వాహనాలు



జగ్గయ్యపేటలో నిలిచిన వాహనాలు

రేగొండ: ములుగు జిల్లాలోని మల్లంపల్లి వద్ద రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా పాత బ్రిడ్జి కూలింది. కాగా ఏటూరునాగారం నుంచి హనుమకొండకు వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. దీంతో జాకారం నుంచి కొత్తపల్లిగోరి మీదుగా రేగొండ, పరకాల నుంచి హనుమకొండకు వాహనాలు ప్రయాణిస్తున్నాయి. అలాగే హనుమకొండ నుంచి కూడా ఇదే దారి గుండా వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దీంతో ఈ దారిగుండా వెళ్తున్న ప్రయాణికులతో పాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం జగ్గయ్యపేట, జంషేడ్‌బేగ్‌పేట బ్రిడ్జి వద్ద వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజుల క్రితం జగ్గయ్యపేట శివారులో రెండు వాహనాలు ఢీకొన్నాయి. తరుచూ భారీగా వాహనాలు ట్రాఫిక్ జామ్ కావడంతో స్థానికులు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా స్థానికులు ఏటూరునాగారం నుంచి హనుమకొండకు లేదా హనుమకొండ నుంచి ఏటూరునాగారం వైపు వెళ్లే ఏదో ఒక వాహనాలను మాత్రమే అనుమతించాలని డిమాండ్ చేస్తున్నారు.

వీహెచ్‌పీఎస్ సమావేశానికి తరలిరావాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాటారం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మంథనిలో ఈ నెల 20న నిర్వహించనున్న వీహెచ్‌పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్‌లు రుద్రారపు రామచందర్, దుమ్ము వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి అధ్యక్షతన శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. వృద్ధులు, వితంతు పెన్షన్‌దారులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు సాధించే దిశగా ఐక్యతతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామల నుంచి పెన్షన్‌దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల చంద్రమౌళి, నోముల శ్రీనివాస్, దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, చిట్యాల సమ్మయ్య, గోగు రవీందర్, సమ్మయ్య, దేవక్క, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



చిట్యాల: నైన్‌పాకలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో..



భూపాలపల్లి పట్టణ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు



టేకుమట్లలో..



కాటారం: యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టికొడుతున్న యువత

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించారు. అలాగే మండల కేంద్రంలో ఉట్టి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదం కొమురయ్య, దాసరి కుమార్, సల్పాల కుమార్, పెరుగు లింగమూర్తి, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని నైన్‌పాకలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉట్టి ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు పలువురిని ఆకర్షించారు. అనంతరం ఉట్టిని కొట్టిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రమేశ్, రాజు, నక్క భాస్కర్, యాదండ్ల రాజయ్య, బావు గట్టయ్య, జంగా కుమార్, తోట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలతో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న తనంలో కృష్ణుడు అల్లరి పిడుగుగా వెన్న దొంగగా ఉట్టి కొట్టే విధానం చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని తెలిపిన తీరును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉట్టి కొట్టిన శ్రేయాష్ అనే విద్యార్థికి నగదును బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజుకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాటారం: అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, మండలంలోని దేవరాంపల్లిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్తాంజనేయ స్వామి ఆలయం ఎదుట ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టిన యువకులకు బహుమతులు అందజేశారు. అలాగే పలువురు ఇళ్లలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించుకున్నారు. చిన్నారులను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించుకొని తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేగొండ: రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలోని పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలతో పాటు రాత్రి శ్రీకృష్ణుడి డోలరోహణ వేడుకలు నగర సంకీర్తన చేపట్టారు. అనంతరం వాడవాడన ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని యువకులు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టిని ఎస్సై దివ్య ప్రారంభించారు.

సన్మానం

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన లక్ష్మివిద్యానికేతన్ స్కూల్ చైర్మన్ నూనే నరేందర్ బెస్ట్ సర్వీస్ సొసైటీ ఇంటర్నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో శనివారం చేయూత ఫౌండేషన్ చైర్మన్ మ్యాదరి సునీల్ పాఠశాలలో సన్మానం చేసి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన రాజయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో బాధిత కుంటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, కామిడి రత్నాకర్‌రెడ్డి, దొడ్డి కిష్టయ్య, ఆకుల సుధాకర్, బుర్ర శ్రీనివాస్, లక్ష్మన్, గంగాధరి రవీందర్ , మన్నేం శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

'కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి'



భూమి దస్తావేజులను చూపుతున్న గౌడ కులస్తులు

రేగొండ: గీత పారిశ్రామిక సమకార సంఘం భూమిని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని గౌడ కులస్తులు కోరుతున్నారు. మండలంలోని కనిపర్తి గ్రామానికి చెందిన గౌడ కులస్తులు శనివారం మాట్లాడుతూ.. గౌడ పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేసుకుని 18 ఎకరాల 30 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గౌడ సంఘానికి చెందిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించగా కోర్టులో కేసు దాఖలు చేసినట్లు తెలిపారు. కుల వృత్తిపై ఆధారపడి జీవించే తమను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారును కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ముత్యాల తిరుపతి, ఉపాధ్యక్షుడు శ్రీపతి స్వామి, కులస్తులు భద్రయ్య, అర్జున్, రమేశ్, నారాయణ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న పూనెం సాయి

వెంకటాపురం(కె) : గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణపై కొందరు వ్యక్తులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమవేశం లో ఆయన మాట్లాడుతూ చర్ల మండలానికి చెందిన వ్యక్తులు తమ స్వార్థప్రయోజనాల కోసం ఆర్థికంగా ఎదగడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బహుళ అంతస్తులు కడుతున్న గిరిజనేతరులతో బేరసారాలు మాట్లాడుకునే వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పూనెం ప్రతాప్ తదితరులు ఉన్నారు.